Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ బుధవారం 26.06.2024

# 33 మందిలో చివరికి మిగిలేది ఎంతమంది

## గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కాంగ్రెస్

తెలంగాణవీణ, హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికలో ఒక్క సీటు గెలుచుకోలేక పార్టీ శ్రేణులు నైరాశ్యంలో ఉంటే... ఇప్పుడు పార్టీని వీడుతున్న ఎమ్మెల్యేలు కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు.




# ఇటు సీనియర్లు అటు జూనియర్లు

## మంత్రి పదవుల కోసం తీవ్రమైన పోటీ

తెలంగాణవీణ, హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. కొత్త పార్లమెంట్ సమావేశాల సందర్భంగా హస్తిన టూర్ వెళ్లిన సీఎం... పనిలో పనిగా క్యాబినెట్ విస్తరణపైనా అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ పొందారట. ఇక ఢిల్లీ నుంచి సీఎం రాగానే కొత్త మంత్రులపై కసరత్తు ముమ్మరం అవుతోందని కాంగ్రెస్ వర్గాల సమాచారం. ఇప్పటికే కొత్త మంత్రులుగా ఎవరిని తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయమై పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకున్న సీఎం... ఎవరికి చాన్స్ ఇస్తారనేదే సస్పెన్స్‌గా మారింది



# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా



తెలంగాణవీణ,జాతీయం

లోక్‌సభ నూతన స్పీకర్‌గా ఓం బిర్లా మరోసారి ఎన్నికయ్యారు. నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి కె.సురేష్‌పై విజయం సాధించారు. మూజువాణి ఓటుతో స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. లోక్‌సభ సమావేశాలు మూడో రోజు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదట కొత్తగా ఎన్నికైన ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం స్పీకర్ ఎన్నిక చేపట్టారు. మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు.అంతకు ముందు స్పీకర్‌గా ఓం బిర్లాను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేష్ పేరును ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎంపీలు మూజువాణి ఓటుతో స్పీకర్‌గా ఓంబిర్లాను ఎన్నుకున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు



తెలంగాణవీణ,జాతీయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ అధిష్టానంపై అలకబూనారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకుసైతం ఆయన సిద్ధమయ్యారు. అయితే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు జీవన్ రెడ్డితో భేటీఅయ్యి బుజ్జగించారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు.. పార్టీలో, ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కుతుందని జీవన్ రెడికి సూచించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘంగా వీరి మధ్య చర్చలు జరిగినప్పటికీ.. జీవన్ రెడ్డి వెనక్కు తగ్గినట్లు కనిపించలేదు.

# కాంగ్రెస్ స్పీకర్ అభ్యర్థికి

## తృణమూల్ కాంగ్రెస్ మద్దతు



తెలంగాణవీణ,జాతీయం

* స్పీకర్ ఎన్నికలో కీలక పరిణామం..
* కాంగ్రెస్ అభ్యర్థికి తృణమూల్ సపోర్ట్..

లోక్‌సభ స్పీకర్ ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఎన్డీయే తరుపున బీజేపీ ఎంపీ ఓం బిర్లా పోటీలో ఉండగా.. ప్రతిపక్ష ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ కే. సురేష్‌ని స్పీకర్ పోస్టుకు ప్రతిపాదించింది. దాదాపుగా 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా స్పీకర్ పోస్టు కోసం ఎన్నికలు జరుగుతున్నాయి. సాధారణంగా అధికార, ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా స్పీకర్‌ని ఎన్నుకుంటాయి. అయితే, ఈసారి డిప్యూటీ స్పీకర్ పోస్టు తమకు కావాలని ప్రతిపక్షాలు కోరాయి. ఇందుకు బీజేపీ ఒప్పుకోకపోవడంతో తాము కూడా స్పీకర్ పదవికి పోటీ చేస్తామని ఇండియా కూటమి తరుపున అభ్యర్థిని నిలబెట్టారు ఇదిలా ఉంటే, తమకు చెప్పకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందని మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్( టీఎంసీ) అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ రోజు టీఎంసీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం



తెలంగాణవీణ,జాతీయం

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన తరుణంలో, కేజ్రీవాల్ న్యాయవాదులు దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలనుకుంటున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కేజ్రీవాల్‌ని కోర్టులో విచారించి, ఆయనను అరెస్ట్ చేసేందుకు కావాల్సిన పత్రాలను రౌస్ ఎవెన్యూ కోర్టుకు సీబీఐకి అనుమతి ఇవ్వడంతో అరెస్ట్ జరిగింది.